

2లో

ప్రతి పొగాకు బేలుకు గిట్టుబాటు ధర ఇచ్చి ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది

- వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు


RK అగ్ని న్యూస్

The Power Of Truth

9441533080 - 8309890844

జూన్ : 20 శుక్రవారం సంపుటి : 29 సంచిక : 140


# పెండింగ్ కమిటీలను

## వెంటనే పూర్తి చేయాలి



అగ్ని న్యూస్,మార్కాపురం (జూన్ 19): రాష్ట్ర మైనారిటీ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ తనయుడు ఎండి ఫిరోజ్ మార్కాపురం నియోజకవర్గ సంస్థాగత కమిటీలకు పరిశీలకులుగా మార్కాపురం పట్టణంలోని జవహర్ నగర్ లో గల ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయానికి విచ్చేశారు. ఈ సమావేశానికి మార్కాపురం నియోజకవర్గ పోల్ మేనేజ్మెంట్ క్లస్టర్ ఇంచార్జ్ కందుల రామిరెడ్డి, నియోజకవర్గంలోని ముఖ్య నాయకులు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎండి ఫిరోజ్, కందుల రామి రెడ్డి మాట్లాడుతూ ఏవైనా పెండింగ్కమిటీలు ఉంటే వెంటనే పూర్తి చేయాలని ముఖ్యనాయకులకు తెలియజేశారు.

# వైసీపీ నేతల దాడిని

## ఖండించిన ఎరిక్షన్ బాబు



- క్షతగాత్రులను పరామర్శించి, మెరుగైన వైద్యం అందేలా చర్యలు

అగ్ని న్యూస్,దోర్నాల (జూన్ 19): మండలం లోని చిన్నగుడిపాడు గ్రామంలో వైసీపీ నేతలు, టీడీపీ శ్రేణులపై చేసిన దాడిలో టీడీపీ నాయకులు పెద్ద ఆంజనేయులు, చిన్న ఆంజనేయులు గాయపడ్డారు. వై పాలెం తెదేపా ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు నరసరావుపేట లోని అరవింద బాబు ఆసుపత్రిలో క్షతగాత్రులను గురువారం పరామర్శించారు. ఈ సందర్భంగా వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు. టీడీపీ శ్రేణులపై వైసీపీ నేతల దాడుల ను ఎరిక్షన్ బాబు ఖండించారు.

# అక్రమ అరెస్టులు కాదు.... సంక్షేమ పథకాలు అమలు చేయండి



- కూటమి సర్కార్ కు వైసీపీ నేత జంకె వెంకట రెడ్డి హితవు

అగ్ని న్యూస్, మార్కాపురం (జూన్ 19):

మాజీ ఎమ్మెల్యే వైసీపీ నేత చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి అక్రమ అరెస్ట్ ను తీవ్రంగా ఖండిస్తున్నట్లు వైసీపీ నెల్లూరు పార్లమెంట్ పరిశీలకులు ఏపీఐఐసీ మాజీ చైర్మన్ మార్కాపురం నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే జంకె వెంకట్ రెడ్డి తెలిపారు. వైసీపీ నేతల అక్రమ అరెస్ట్లకు కూటమి సర్కార్ తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వుంటుందని ఆయన హెచ్చరించారు. ప్రజలు ఓటేసింది సూపర్ సిక్స్ పథకాలు ఆశించి అని, వాటిని విస్మరించి కూటమి సర్కార్ వైసీపీ నేతల అక్రమ అరెస్ట్ లకు తెరలేపిందని ఆయన విమర్శించారు. సూపర్ సిక్స్ అమలు చేయకపోతే ప్రజలు నిలదీస్తారన్న ఆందోళనతో వైసీపీ నేతలను అక్రమంగా అరెస్ట్ చేస్తూ వీటిపైనే చర్చ జరిగేలా చేసి ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం కూటమి సర్కార్ చేస్తోందని ఆయన విమర్శించారు. కానీప్రజలకు అన్నీ తెలుసని కూటమి సర్కార్ కూయుక్తులను ఇప్పటికే గ్రహించారని ఆయన పేర్కొన్నారు. ఎన్నికలు ఎపుడొచ్చిన కూటమి సర్కార్ ను చిత్తుచిత్తుగా ఓడించేందుకు ప్రజలు సిద్ధంగా ఉండారని ఆయన హెచ్చరించారు. జగన్మోహన్ రెడ్డి, పొదిలి పర్యటనకు వచ్చినప్పుడుజన సముద్రమైన పొదిలి పట్టణమును చూసి ప్రతిపక్షాలు ఓర్వలేక అమాయక కార్యకర్తలపై కేసులు పెట్టడం మంచి పద్ధతి కాదని హెచ్చరించారు. వైసీపీ నేతల అక్రమ అరెస్ట్ లను ఆపి ఎన్నికల సమయంలో హామీలు ఇచ్చిన సంక్షేమ పథకాల అమలుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. అపుడైనా కూటమి సర్కార్ కు కాస్త గౌరవమైన ఓటమి అయినా దక్కుతుందని ఆయన పేర్కొన్నారు. అలా కాకుండా సంక్షేమాన్ని గాలికొదిలేసి వైసీపీ నేతలను అక్రమంగా అరెస్ట్ చేయడమే లక్ష్యంగా పెట్టుకొంటే మాత్రం వచ్చే ఎన్నికల్లో కూటమిలోని పార్టీలు నామరూపాల్లేకుండా పోతాయని ఆయన హెచ్చరించారు.

## ప్రతి పొగాకు బేలుకు గిట్టుబాటు ధర ఇచ్చి ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది

**మొదటి పేజి తరువాయి ...**

మొదటి పేజి తరువాయి ...

అగ్ని న్యూస్,మార్కాపురం (జూన్ 19): ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆదేశాల మేరకు పొదిలి ఏ ఏం సి చైర్మన్ డాక్టర్ ఇమాంసా, కొండయ పాలెం సర్పంచ్ సన్నే బోయిన సుబ్బారావు, పొగాకు రైతుల సమస్యలపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజారపు అచ్చం నాయుడు ను పర్చూరులోని ఏఎంసి ఆవరణలో కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చం నాయుడు మాట్లాడుతూ రైతుల వద్ద ఉన్న ప్రతి పొగాకు బేలుకు గిట్టుబాటు ధర ఇచ్చి ప్రభుత్వం కొనడం జరుగుతుందని రైతులు ధైర్యంగా ఉండాలని వారికి హామీ ఇచ్చారు. ఈసందర్భంగా పొగాకు రైతులు తమ ఆనందం వ్యక్తం చేశారు.







# ఎన్డీఏ కూటమి ఏడాది పాలనపై సర్వత్రా హర్షం



**- నియోజకవర్గ ఇంచార్జి గొట్టిపాటి లక్ష్మీ ఆధ్వర్యంలో టిడిపి గ్రామ కమిటీల ఏకగ్రీవ ఎన్నిక**

**- నూతన అధ్యక్షులకు నియామక పత్రాలను అందజేసిన టిడిపి రాష్ట్ర పరిశీలకులు శాసనాల**

అగ్ని న్యూస్,దర్శి (జూన్ 19): నియోజకవర్గంలో టీడీపీ సంస్థ గత నిర్మాణంలో భాగంగా ఆ పార్టీ గ్రామ కమిటీల ఎన్నిక జరిగింది. ఎన్నికల ప్రక్రియకు పార్టీ రాష్ట్ర పరిశీలకులుగా శాసనాల వీరబ్రహ్మం హాజరయ్యారు. గ్రామ కమిటీలను పార్టీ నాయకులు , కార్యకర్తలు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. నియోజకవర్గ పార్టీ ఇన్చార్జి గొట్టిపాటి లక్ష్మీ లలిత సాగర్ ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన గ్రామ కమిటీ అధ్యక్షులు, కార్యదర్శులకు పార్టీ పరిశీలకులు శాసనాల వీరబ్రహ్మం నియామక పత్రాలను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా శాసనాల మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్ డి ఏ కూటమి పాలన పట్ల అన్ని వర్గాల ప్రజలు పూర్తి స్థాయిలో సంతృప్తితో ఉన్నారని అన్నారు. ఎన్నికల ముందు ఎన్ డి ఏ కూటమి చెప్పిన విధంగా సూపర్ సిక్స్ పథకాలను రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమర్థవంతంగా అమలు చేస్తున్నారని అన్నారు. గత ఐదు సంవత్సరాల వైసిపి హయాంలో రాష్ట్రం ఆర్థికంగా దివాళా తీసినప్పటికీ ముఖ్యమంత్రిగా చంద్రబాబు అధికారం చేపట్టిన తర్వాత సంవత్సర కాలంలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని గాడిలో పెడుతూ మరోవైపు ఎన్నికల హామీ మేరకు సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తూ దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తల్లికి వందనం కార్యక్రమాన్ని దిగ్విజయంగా అమలు చేస్తూ పేద విద్యార్థులకు అండదండలు అందించడం జరుగుతుందని అన్నారు. ఒక ఇంట్లో ఎంతమంది అర్హులైన విద్యార్థులు ఉంటే అంత మందికి తల్లికి వందనం పథకం అందించడం జరుగుతుందని అన్నారు. అలాగే మహిళలకు వంటగ్యాస్ పథకాన్ని కూడా అమలుపరచడం జరిగిందని అన్నారు. వచ్చే ఆగస్టు 15 వ తేదీ నుండి మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం పథకం కూడా ప్రారంభం కానుందని ఆయన అన్నారు. దేశంలో ఏ ప్రాంతీయ పార్టీకి లేనంత మంది కార్యకర్తలు ఉన్నటువంటి పార్టీ ఏదైనా ఉంది అంటే అది ఒక్క టిడిపి మాత్రమేనని అన్నారు. రాష్ట్ర రాజకీయాల్లోనే కాకుండా దేశ రాజకీయాల్లో సైతం టిడిపి అనేక సందర్భాల్లో కీలక పాత్ర పోషించి దేశ ప్రజల దృష్టిని ఆకర్షించిందని అన్నారు. టిడిపి ప్రాంతీయ పార్టీ అయినప్పటికీ జాతీయ భావాలతో ముందుకు వెళుతుందని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు దీర్ఘకాలిక ప్రణాళికతో రాష్ట్రాన్ని మరింత ముందుకు తీసుకొని వెళ్లేందుకు అడుగులు వేస్తున్నారని అన్నారు. నూతనంగా పార్టీ బాధ్యతలు స్వీకరించిన వారందరూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి ఎప్పటికప్పుడు ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని టిడిపి రాష్ట్ర పరిశీలకులు శాసనాల వీరబ్రహ్మం సూచించారు. నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి గొట్టిపాటి లక్ష్మీ లలిత సాగర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు ఆధ్వర్యంలో పార్టీని మరింత బలోపేతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. నియోజక అభివృద్దే లక్ష్యంగా పని చేస్తున్నామని గొట్టిపాటి అన్నారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు పార్టీ పరిశీలకులు శాసనాల వీరబ్రహ్మం, నియోజక వర్గ పార్టీ ఇన్చార్జి గొట్టిపాటి లకు శాలువ కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మారెళ్ళ వెంకటేశ్వర్ల తో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## మౌలిక సదుపాయాలపై గిరిజనానికి అవగాహన




అగ్ని న్యూస్,యర్రగొండపాలెం (జూన్ 19): మండలంలోని పాలుట్ల, గుట్టలచేను గ్రామాల్లో దర్తి ఆబ జన జాతీయ గ్రామ ఉత్కర్ష్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా గురువారం అవగాహన సదస్సులు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం నందు డిటిడబ్లూఓ లక్ష్మీ మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా గిరిజనులందరికి మౌలిక సదుపాయాలైన పక్కా ఇల్లు, విద్యుత్, ఆరోగ్యం, వ్యవసాయం, రోడ్లు, విద్య, హాస్టల్ వసతి గృహాలు, టెలికాం సర్వీసులు, సాంకేతిక అభివృద్ధి, నైపుణ్య వికాసం మొదలగు 17 మంత్రిత్వ శాఖల సమన్వయంతో 25 రకాల కార్యాచరణలు చేపట్టడం జరుగుతుందని తెలియజేశారు. వాటిపై చెంచు, సుగాలి గిరిజన ప్రజలకు అవగాహన కల్పించారు. అదేవిధంగా గ్రామాల్లో ఆధార్ కార్డు, రేషన్ కార్డు, కుల ధృవీకరణ పత్రం, తదితర పత్రాలు లేనివారిని గుర్తించడం జరుగుతుందని తెలియజేశారు. అదేవిధంగా మరలా వారం రోజుల్లో తిరిగి సమావేశం ఏర్పాటు చేసి అర్హతలను తెలియజేస్తామని వివరించడం జరిగింది. అనంతరం పాలుట్ల నందు గల ఆశ్రమ పాఠశాలను సందర్శించి పిల్లలను, సిబ్బందిని, హెడ్ మాస్టర్ తాటి బైస్వామిని బోధనా వివరాలు అడిగి తెలుసుకున్నారు.డా.వేంకటేశ్వర నాయక్ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఏటిడబ్లూఓ వెంకటేశ్వర్లు, ఐటిడిఏ స్పెషల్ ఆఫీసర్ కె. నాగేశ్వరరావు, గిరిజన కార్పోరేషన్ డైరెక్టర్ చెవుల అంజయ్య, సర్పంచ్ కరంతోటి హనుమిబాయి, విటిడిఏ ప్రెసిడెంట్ నిమ్మల ఈదన్న, వెంకటాద్రిపాలెం సర్పంచ్ బోడా శ్రీశైలపతి నాయుడు,పంచాయితీ కార్యదర్శి నాగేశ్వరరావు, సచివాలయ సిబ్బంది, ఐటీడీఏ అధికారులు, మెడికల్ సిబ్బంది పాల్గొన్నారు.

## యువతకు ఆదర్శంగా జడ్డా



అగ్నిన్యూస్,పెద్దారవీడు(జూన్19): మండలంలోని బద్వీడు గ్రామానికి చెందిన జడ్డా రమేష్ అనే యువకుడు తన 18 సంవత్సరముల నుండి రక్త దానం చేయడం ప్రారంభించాడు. పేద గర్భిణీ స్త్రీలకు,రక్తం తక్కువై అనారోగ్య పరిస్థితుల్లో ఉన్న వారికి తన వంతు సహాయముగా రక్త దానం చేస్తున్నారు. ఇప్పటికీ 14వ సారి ఇవ్వడం జరిగింది. తనతో పాటు తన తోటి స్నేహితులతో రక్త దాన కార్యక్రమములు మరెన్నో చేశారు. యువత తనను ఆదర్శంగా తీసుకొని ఎంతోమందికి ప్రాణదాతలుగా నిలవాలని ఆయన కోరారు.

## మున్సిపల్ కార్మికుల సమ్మెకు సహకరించండి




అగ్నిన్యూస్,మార్కాపురం(జూన్19):ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్, సిఐటియు ఆధ్వర్యంలో ఈనెల 20 తర్వాత ఇంజనీరింగ్ కార్మికుల వేతనాలు పెంచాలని మున్సిపల్ కార్మికులు సమ్మెలోకి వెళ్తున్నారని సమ్మెకు ప్రజలు సహకరించాలని కోరుతూ పట్టణంలో మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. బైక్ ర్యాలీ పట్టణంలోని ప్రధాన వీధుల గుండా ర్యాలీని నిర్వహించి ర్యాలీ అనంతరం జరిగిన సభలో సిఐటియు జిల్లా కార్యదర్శి డి కె యం రఫీ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని, తల్లికి వందనం తదితర ప్రభుత్వ సంక్షేమ పథకాలన్నీ కార్మికులకు వర్తింపచేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలని జీవో ఎంఎస్ 36 ప్రకారం వేతనాలను వెంటనే పెంచాలని, కార్మికులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని, చనిపోయిన కార్మికుల స్థానంలో వారి వారసులకు ఉద్యోగం ఇవ్వాలని, సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని, సెలవులు అమలు చేయాలని, ఆప్కాస్ ను రద్దు చేస్తే కార్మికులను పర్మినెంట్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. పెరిగిన ధరలతో చాలీచాలని వేతనాలతోమున్సిపల్ కార్మికులు జీవితాలు దుర్భరంగా మారాయని ఈ పరిస్థితికి ప్రభుత్వమే కారణమని ఆయన అన్నారు. ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని వేతనాలు వెంటనే పెంచాలని, లేకుంటే జరగబోయే మున్సిపల్ కార్మికుల సమ్మెకు ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ కార్యదర్శి పి రూబెన్, మున్సిపల్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు కే సుబ్బరాయుడు, జి హరికృష్ణ, ఎస్కే హిమాంసా, పి సలాం ఖాన్, సమ్మద్, ఎం చెన్నకేశవులు, ఎం సి హెచ్ అల్లూరయ్య, యూసఫ్, కనకయ్య, చెన్నయ్య, శివ, ఎం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాల అమలులో భూ సమస్యల పరిష్కారానికి చర్యలు



అగ్ని న్యూస్,మార్కాపురం (జూన్ 19): జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియ ఆదేశాలమేరకుప్రభుత్వ పథకాల అమలులో భూ సంబంధ సమస్యలు ఉన్న వారి కోసం సర్వేయర్లతో బృందాలను ఏర్పాటు చేసి ఆ సమస్యలు పరిష్కరిస్తున్నట్లు తహసిల్దార్ కె చిరంజీవి తెలిపారు. రాష్ట్రములో గతములో రీసర్వే చేసిన గ్రామాలలో ఒక రైతుకు ఒక భూమి కమతం ఇవ్వలేక కొంతమంది రైతులతో కలిపి సంయుక్తంగా భూమి కమతాలు ఇవ్వడం జరిగిందని అందులో భాగంగా మార్కాపురం మండలంలోని శివరాంపురం గ్రామ ఇలాకాలో రీసర్వే పూర్తి చేసి 102 భూమి కమతాలను సంయుక్తంగా నమోదు చేసారని తెలిపారు. అయితే రాష్ట్ర ప్రభుత్వం వారు ప్రవేశ పెట్టిన తల్లికి వందనం అనే పథకములో భూమి ఎక్కువుగా చూపుతున్నందున సంయుక్తంగా ఉన్న భూమి కమతాలును ఒక రైతుకి ఒక కమతం వచ్చే లాగున చర్యలు తీసుకోవాలని ఈ నెల చివరికి పూర్తి చేయాలన్న జిల్లా కలెక్టర్ అదేశాల మేరకు మార్కాపురం మండలంలోని గ్రామ సర్వేయర్ లను 4 టీం లుగా నియమించి గురువారం నుండి రైతులు అందరికీ ముందుగా తెలియజేసి వారి సమక్షంలో మరలా భూమి కమతాలును కొలిచి ఒక కమతముగా విభజించడం జరిగిందని, అనంతరం పరిశీలన చేసి సిబ్బందికి తగు సూచనలు చేసినట్లు తహసిల్దార్ చిరంజీవి తెలిపారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :




# ఫిట్ నెస్ లేకుండా వాహనాలు నడిపితే కఠిన చర్యలు

## - మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఏ మాధవరావు

అగ్ని న్యూస్,మార్కాపురం (జూన్ 19): ఫిట్ నెస్ లేకుండా వాహనాలు నడిపితే కఠిన చర్యలుంటాయని మార్కాపురం మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఏ మాధవరావు తెలిపారు.జిల్లా ఉప రవాణా అధికారి ఆదేశాల మేరకు ఫిట్నెస్ లేని స్కూల్ బస్సుల పైన ప్రత్యేక డ్రైవ్ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా స్కూల్ బస్సు డ్రైవర్స్ కి తగు సూచనలు చేసి స్కూల్ బస్సు లో ఆర్ సీ, ఇన్సూరెన్స్, పి యు సి మెడికల్ కిట్టి, ఫైర్ సిలిండర్ తప్పనిసరిగా ఉండాలనీ లేని పక్షంలో వాహనాల పైన కఠిన చర్యలు ఉంటాయని సూచించారు.

# సాయి తత్వమే సమానత్వం






అగ్నిన్యూస్,మార్కాపురం(జూన్19): సాయి తత్వమే సమానత్వం అని రిటైర్డ్ ఈఈ ఎల్ వి సుబ్రహ్మణ్యం రెడ్డి తెలిపారు.గురు పౌర్ణమి పర్వదిన ఉత్సవాల సందర్భంగా శ్రీ షిర్డీ సాయి బాబా దేవాలయం నందు గురువారం సాయి సచ్చరిత్ర గురించి ఆయన ఉపన్యసించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాయినాధుడు సర్వదేవత స్వరూపుడిగా భక్తులకు రాముని గా, కృష్ణుని గా, దత్తాత్రేయుని గా, గణపతి గా, హనుమంతుని గా సర్వ దేవతా స్వరూపాలలో దర్శనం ఇచ్చారని, ప్రతిరోజు భిక్ష చేసి వచ్చిన పదార్థాలను భక్తులకు, సర్వ జీవులకు ఆహారం పంచే వారని తెలిపారు. అతి నిరాడంబరముగా జీవిస్తూ, అద్భుతమైన మహిమలు చేస్తూ వచ్చిన భక్తుల కోర్కెలు తీరుస్తూ, భక్తుల వద్ద భక్తి ప్రేమ ను మాత్రమే కోరుకొంటూ అందరిని సమానముగా చూసే వారని తెలిపారు. బాబా మందిరం నందు 19 వతేది నుండి 25 వ తేది వరకు సాయంత్రం 6-30 నుండి రాష్ట్రము నుండి వచ్చు పలువురిచే ఆధ్యాత్మిక ఉపన్యాసములు కలవని కార్యదర్శి గోపాలుని హరి హర రావు తెలిపారు. మందిరం అధ్యక్షులు పేరం సత్యనారాయణ, ఉపాధ్యక్షులు రామదుగు గోపి, కోశాధికారి నాగరాజు, కమిటీ సభ్యులు గోపాలుని కృష్ణ మోహన్, ఖరీం పవన్, విజయ్ మహిళా సంఘ సభ్యులు కమిటీ సభ్యులు భక్తులు ఉపన్యాస కార్యక్రమంలో పాల్గొన్నారు.



# చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి అరెస్ట్ అక్రమం

## రాష్ట్ర మున్సిపల్ విభాగ కమిటీ జనరల్ సెక్రటరీ వేమిరెడ్డి రామచంద్ర రెడ్డి

అగ్ని న్యూస్,గిద్దలూరు (జూన్ 19): పార్లమెంట్ ఇంచార్జి శ్రీ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని లిక్కర్ స్కాం లో 38 వ ముద్దాయిగా ఆయన తనయుడు చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని 39 వ ముద్దాయి గా చూపిస్తూ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని వెంటాడి ఆయన్ను అరెస్ట్ చేయడం అనేది ప్రజాస్వామ్యవాదులు గాని రాజ్యాంగాన్ని గౌరవించే వాళ్ళు కానీ దీన్ని హర్షించరు అని గిద్దలూరు నియోజకవర్గానికి చెందిన రాష్ట్ర మున్సిపల్ విభాగ కమిటీ జనరల్ సెక్రటరీ వేమిరెడ్డి రామచంద్ర రెడ్డి అన్నారు.లిక్కర్ స్కాం లోని ఈ అరెస్టుల పర్వం ఇంకా కొనసాగుతూ ఉంది. రెడ్ బుక్ పేరుతో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుల మీద కక్ష పూరితంగా ఈ యొక్క అరెస్టుల పరంపర కొనసాగుతు ఉందనీ ఎంత వరకు సమంజసమని, ఎంత మందిని అరెస్ట్ చేస్తారో ఈ రాష్ట్రంలోని జైళ్లు సరిపోతాయో లేదో మీరు చూసుకోండి కానీ వైఎస్ఆర్సీపీ నాయకులు కానీ కార్యకర్తలు కానీ వెనుకంజ వేసేదే లేదు ఇలాంటి ఉడతా ఊపులకు కానీయండి తాటాకు చప్పుళ్లకు కానీయండి ఇలాంటి బెదిరింపులకు కానీయండి ఎవరు భయపడరని ఆయన తెలిపారు. చెవిరెడ్డి ని అరెస్ట్ చేయడం అనేది ఎంత దుర్మార్గం అంటే ఆయన శ్రీ వెంకటేశ్వర స్వామి మీద అచంచలమైన విశ్వాసము కలిగి ఆయన యొక్క అమితమైన ప్రియ భక్తుడు అని,ముఖ్యంగా మద్యం విషయంలోకి వస్తే ఎప్పుడూ కూడా దాన్ని మరి ప్రోత్సహించడం కానీ, ఎన్నికల్లో రాజకీయాలకు వాడుకోవడం అనే ఒక ఆలోచన ఎవరు తీసుకొని వచ్చినా పూర్తిగా దాన్ని ఖండించే వ్యక్తి చెవిరెడ్డి అని అలాంటి వ్యక్తిని లిక్కర్ స్కాంలో ఇరికించడం అనేది చాలా చాలా అక్రమం అని, ఈ కూటమి ప్రభుత్వం సాగిస్తున్నటు వంటి దమనకాండ ముఖ్యంగా శాంతి భద్రతలు పూర్తిగా క్షీణిస్తున్నాయని మరి వైఎస్ఆర్సీపీ కార్యకర్తలే కాదు సామాన్య ప్రజానీకం కూడా భయాందోళనలకు గురవుతూ పోలీస్ వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేసే కార్యక్రమం జరుగుతున్న నేపథ్యంలో ఖచ్చితంగా తాము పోరాడతామని ఎవరైతే ఈ అక్రమ కేసులు బనాయించి కూటమి ప్రభుత్వానికి తొత్తులుగా వ్యవహరించారో కచ్చితంగా రాబోయే రోజుల్లో ప్రజా కోర్టులో వారికి శిక్ష తప్పదు అని తెలియజేస్తూ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి అరెస్ట్ ను పూర్తిగా ఖండిస్తూ నిరసన తెలియజేస్తు న్యాయస్థాన్ని ఆశ్రయిస్తాం న్యాయస్థానం తలుపు తడతామనీ అన్నారు కచ్చితంగా ఇప్పటికే న్యాయస్థానం అనేక మార్లు మొట్టికాయలు వేసినా కూడా ఈ ప్రభుత్వానికి బుద్ధి రావడం లేదనీ మరి రేపు మాత్రం ప్రజాకోర్టులో మీరు తప్పించుకోలేరనీ ఆయన తెలిపారు.

# విశ్వ గురువుగా భారత్ ను నిలపడంలో ప్రధాని పాత్ర అమోఘం



గిద్దలూరు పట్టణ 195 పోలింగ్ బూత్ లో పర్యటించిన బీజేపీ నాయకులు

అగ్ని న్యూస్,గిద్దలూరు (జూన్ 19):ప్రపంచ దేశాల సరసన భారత్ ను విశ్వ గురువు గా నిలపడంలో ప్రధాని మోడీ పాత్ర అమోఘమని ఈ విషయంలో ఆయన విజయం సాధించారని గిద్దలూరు బిజెపి నాయకులు తెలిపారు. గురువారం పట్టణ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో 195 పోలింగ్ బూత్ అధ్యక్షులు కొప్పరపు నాగేశ్వర రావు అధ్యక్షతన ప్రధానిగా 11 సంవత్సరాలు పూర్తి చేసుకున్నమోడీ పరిపాలన గురించిన కరపత్రాలను గర్రె వారి బజార్ లో పర్యటించి అందరికీ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమములో జిల్లా అధికార ప్రతినిధి డాక్టర్ జె వి నారాయణ మాట్లాడుతూ 370 ఆర్టికల్ రద్దుచేసి జమ్మూ కాశ్మీర్ రాష్ట్ర హోదా, త్రిబుల్ తలాక్ ,రామజన్మ భూమి పరిష్కారము ఇటువంటి చారిత్రాత్మక విజయం సాధించిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సారథ్యంలో సాధ్యం అయ్యాయని ప్రజలకి వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి డాక్టర్ జె వి నారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు భవనాసి వెంకట రామాంజనేయులు, జిల్లా ఎస్ సి మోర్చ ప్రధాన కార్యదర్శి మట్టే మల్ల పుల్లయ్య, పట్టణ ఉపాధ్యక్షులు కొప్పరపు వెంకటేశ్వర్లు, పట్టణ ట్రెజరర్ నూకల శ్రీనివాసులు,బీజేపీ నాయకులు మునగనూరి రామకృష్ణ, పీరయ్య, కార్య కర్తలు పాల్గొన్నారు.



# పారిశుధ్యపు పనులను పర్యవేక్షించిన కమిషనర్ కే ఎల్ ఎన్ రెడ్డి

అగ్నిన్యూస్,పొదిలి(జూన్19): పొదిలి కమిషనర్ కే ఎల్ ఎన్ రెడ్డి గురువారం పట్టణంలో జరుగుతున్న పారిశుధ్యపు పనులను పర్యవేక్షించారు. పెద్ద బస్టాండ్ సమీపం లో ఉన్న జడ్పీ బాలికల ఉన్నత పాఠశాల ప్రక్కన ఉన్న పొదిలి పురపాలక సంఘం వారి పాడుపడిన పాత రూములను జే సి బి సహాయం తో తొలగించడం జరిగినది. చిన్న బస్టాండ్ నుండి నేతపాలెం వెళ్ళు దారిలో ఉన్న వాల్ పిట్ లో వున్నా వాల్వ్, పైపు లైన్ లీకేజీ రిపేరు చేయించడం జరిగినది. వాల్వ్ పిట్ మీద క్యాప్ లేనందున ప్రజలు, పాదచారులు, వాహనదారులు పిట్ లో పడిపోయే ప్రమాదం ఉన్నందున వాల్వ్ పిట్ మీద క్యాప్స్ అమర్చడం జరిగినది.నేత పాలెం వెళ్ళు రోడ్డు ప్రక్కన నిర్మిస్తున్న ప్రహరీ గోడల పనులను ఆపి సంబంధిత డాక్యుమెంట్స్ పరిశీలించారు.చిన్న బస్టాండ్ పరిధిలోని టీ కొట్టు ప్రక్కన మెయిన్ డ్రైన్ పై వున్న అక్రమ కట్టడాలను తొలగించారు. ఈ సందర్భంగా కమీషనర్ పొదిలి వారు మాట్లాడుతూ భవన నిర్మాణ పనులు చేపడుతున్న యజమానులు దయచేసి మురికి కాలువల మీద మీ ఇంటి మెట్లను కానీ,షెడ్లు కానీ లేదా దుకాణం మెట్లను నిర్మించ వద్దని తెలియ చేసారు. నిబంధనలు పాటించని వారి మీద కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పొదిలి పట్టణం లో ట్రాఫిక్ జామ్ అవ్వటానికి, వర్షపు నీరు రోడ్డుపై ప్రవహించడానికి, నిలబడడానికి ప్రధాన కారణం రోడ్డుకు ఇరువైపుల దుకాణాల ముందు ఏర్పాటు చేసిన మట్టి దిబ్బలు, అక్రమ కట్టడాలు ,మురికి కాలువలు ఆక్రమించి ఏర్పాటు చేసిన బంకులు, షెడ్స్ మొదలగునవి అని నిర్ధారించడమైనది.కావున సంబంధిత యజమానులు ఒక వారం లోపు మట్టి దిబ్బలు,అక్రమ కట్టడాలు, షెడ్లు ఇతర కట్టడాలు తక్షణమే స్వచ్ఛందంగా తొలగించాలని లేని పక్షంలో పొదిలి పురపాలక సంఘం వారే సదరు అక్రమ కట్టడాలను, మట్టి దిబ్బలు తొలగించి దుకాణదారులపై అపరాధ రుసుం విధించి యజమానులపై చట్ట రీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తూర్పుపాలెం లో పైపు లైన్ పాతది అయినందున కన్నాలు ఏర్పడి మంచినీరు వృథా అవుతున్నందున పాత పైపుల స్థానంలో కొత్తవాటిని ఏర్పాటు చేయగా పైపు లైన్ పనులను పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వం వారు చేపట్టిన వన మహోత్సవం కార్యక్రమాన్ని పురస్కరించుకొని శ్మశాన వాటిక లో విరివిగా మొక్కలు నాటాలని నిర్ణయించడం జరిగినది.కావున పొదిలి పురపాలక సంఘం హిందూ శ్మశాన వాటిక లో పురపాలక సంఘం వారు క్లీనింగ్ పనులను చేపట్టారు.ఈ కార్యక్రమాలలో సానిటరీ ఇన్స్పెక్టర్ మారుతి రావు, ఏ ఈ నాయక్, పురపాలక సంఘం సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రధాని మోడీ సమావేశం పై సమీక్ష సమావేశం





అగ్ని న్యూస్, ఆముదాలవలస (జూన్ 19): ఆముదాలవలస నియోజకవర్గం లోని పొందూరు ఎంపీడీఓ ఆఫీస్ నందు 21న విశాఖపట్నం లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ముఖ్య అతిథిగా నిర్వహించబోయే యోగాంధ్ర కార్యక్రమం పై అధికారులు, కూటమి ముఖ్య నాయకులు తో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్ష లో ఆముదాలవలస శాసనసభ్యులు ,రాష్ట్ర పియుసి చైర్మన్ కూన రవి కుమార్, ప్రత్యేక పరిశీలకులుగా వచ్చిన మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి, పెదన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖలు మండల అధికారులు,కూటమి ముఖ్య నాయకులు చిగిలిపల్లి రామ్మోహన్, కిల్లి నాగేశ్వరావు,బలగ శంకర్, భాస్కర్ అన్నెపు రాము, అనకాపల్లి రంగనాయకులు, బాడాన శేషగిరి,మండల పరిధిలోని ఎంపీటీసీలు,సర్పంచులు, పాల్గొన్నారు.






# ప్రధాని మోడీ 11 సంవత్సరాల పాలనపై ప్రచారం



అగ్ని న్యూస్, మార్కాపురం (జూన్ 19): పట్టణంలోని ఆర్టీసీ డిపో దగ్గర  భారతీయ జనతా పార్టీ నాయకులు గురువారం భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 11 సంవత్సరాల సుపరిపాలన లో భాగంగా ప్రజలకు కరపత్రాలు పంచడం జరిగింది. పేదలకు సేవ, అణగారిన వర్గాలకు గౌరవం, రైతుల సంక్షేమానికి భరోసా, నారీ శక్తికి మరింత ప్రోత్సాహం ,భారతదేశంలోని యువశక్తి కి ప్రోత్సాహం, మధ్యతరగతి వారికి జీవితాన్ని సులభతరం చేయడం, అందరికీ అందుబాటులో ఆరోగ్య సంరక్షణ, అలాగే దేశమే ప్రథమం జాతీయ భద్రత లే ముఖ్యం, భారతదేశం ప్రపంచ ఆర్థిక రంగంలో సూపర్ పవర్ , వ్యాపారాలు సర్వ తరం అలాగే ,మౌలిక సదుపాయాలు ప్రగతి మార్గాలు, భారత దేశ సాంకేతిక యుగం, సంస్కృతిక వారసత్వం, ఈశాన్య భారతం తూర్పున, ప్రవేశ ద్వారం ,పర్యావరణ మరియు సుస్థిరత అభివృద్ధి ,ఈ విషయాల గురించి అక్కడ అందరికీ వివరించి చెబుతూ కరపత్రాలు పంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు జాతీయ కౌన్సిల్ మెంబర్ శాసనాల సరోజిని, అసెంబ్లీ కన్వీనర్ పీవీ, కృష్ణ రావు, టౌన్ అధ్యక్షులు ఆంజనేయులు, జిల్లా సెక్రెటరీ మొర్రిబోయిన చిన్నయ్య, జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు బొంతల కృష్ణ, జనరల్ సెక్రెటరీ సతీష్,రామకృష్ణ, సీనియర్ నాయకులు సుబ్బారావు,గురుమూర్తి, శివప్రసాద్ పాల్గొన్నారు.









Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)